తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శుక్రవారం
28 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

# నేడు ప్రపంచ టైలర్స్ డే

- రెడ్ మెడ్ దుస్తుల రాకతో..దర్జీ బతుకుల్లో దర్జా మాయం
- ఉపాధి లేక బతుకుతెరువు కోసం పొరుగు బాట
- కుల వృత్తి కూడు పెట్టడం లేదు..





**మణుగూరు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
ఏ మనిషికైనా దర్జాను తీసుకొచ్చేది దర్జీ కుట్టిన దుస్తులే హుందాతనాన్ని ఇస్తాయి. తను వేసుకొని దుస్తులను బట్టి ఏ పని చేస్తున్నాడో నిర్ణయిస్తుంది. రెడ్ మెడ్ దుస్తుల రాకతో దర్జీ జీవితాల్లో దర్జా మాయమవుతోంది. ప్రస్తుతం, బట్టలు కుట్టే వారి జీవితం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రెడీమేడ్ దుస్తుల విస్తరణతో పాటు ఆన్లైన్ షాపింగ్ ద్వారా బట్టలను కొనుగోలు చేయడంలో వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు, ఇది సంప్రదాయ దర్జీల పనిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో, దర్జీలు తమ జీవనోపాధిని కోల్పోతున్నారు.
దర్జీలు ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో, కుట్టుమిషన్ల ఖరీదులు, డ్రస్ మెటీరియల్స్ ధరలు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది పేద దర్జీలు కుట్టుమిషన్లు అమ్ముకొని, రోజుకు అద్దెపై మిషన్లు తెచ్చుకొని పని చేస్తున్నారు. మహిళలు కూడా కుట్టుమిషన్ల శిక్షణ పొందడం వల్ల, తమ దుస్తులను స్వయంగా కుట్టుకోవడం ప్రారంభించారు, ఇది దర్జీల పనిపై మరింత ప్రభావం చూపుతోంది.

**వృత్తిని వ్యాపారంలా విస్తరించాలి:**
రెగ్యులర్ బట్టలకు కాకుండా, ప్రత్యేకంగా కస్టమ్ డిజైన్లు అందించడం వల్ల అధిక ఆదాయం సాధించవచ్చు. పెళ్లిళ్లు, ప్రత్యేక వేడుకలకు డిజైనర్ డ్రెస్‌లు, లెహంగా, షేర్వాణీలు కుట్టడం వల్ల మంచి మార్కెట్ లభిస్తుంది.ఒక చిన్న టైలరింగ్ షాప్‌ను ఫ్యాషన్ బోటిక్‌గా మార్చుకోవడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు.ఇతర శిక్షణా కేంద్రాలను స్థాపించి కొత్త తరం టైలర్లకు శిక్షణ ఇవ్వవచ్చు

కస్టమర్లతో మంచి అనుబంధాన్ని పెంచుకోవడం ద్వారా రెఫరెన్స్ ద్వారా కొత్త కస్టమర్లను సంపాదించుకోవచ్చు.

కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ఇవ్వడం వలన వ్యాపారం విస్తరిస్తుంది.ఇతర టైలర్లతో కలసి వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద కాంట్రాక్టులు తీసుకునే అవకాశం ఉంటుంది.స్వయం సహాయ సమూహాల ద్వారా మరింత సహకారం పొందవచ్చు.

మిగతా2లో



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం నాడు పోచంపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఆర్.ఐ వెంకట్ రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. మండలంలో మొత్తం 48 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 46 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 29, మహిళలు 17 మొత్తం పోలింగ్ శాతం 95.83 గా నమోదయింది.





## ఓటును హక్కుగా భావించారే తప్ప.. బాధ్యతగా ఫీల్ అవ్వలేదు.

**దేవరకొండ రెవెన్యూ డివిజన్లో ఓటు వినియోగించుకోలేని ఉపాధ్యాయులు 35 మంది**

**దేవరకొండ రెవెన్యూ డివిజన్ నమోదైన పోలింగ్ శాతం 93.705**

దేవరకొండ, ఫిబ్రవరి 27(జనం సాక్షి):
ఖమ్మం- నలగొండ- వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేవరకొండ రెవెన్యూ డివిజన్లోని 9 మండల్లాలో 556 ఓట్లు ఉన్నాయని దేవరకొండ ఎన్నికల అధికారి ఎస్. సుదర్శన్ అన్నారు. ఇందులో 521 ఓట్లతో 93.705% శాతం పోలింగ్ జరిగిందని అధికారికం వెల్లడించారు. 343 పురుష ఓట్లకు గాను323 ఓట్లు పోలయ్యాయని,213మహిళా ఓట్లకు గాను, 198 ఓట్లు పోలయ్యాయి తెలిపారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో 20 మంది పురుషులు, 15 మంది మహిళలు తమ ఓటును వినియోగించుకొక పోవడంగమనర్హం,




సూర్యాపేటలో ...ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృశ్యాలు

# నేడు ప్రపంచ టైలర్స్ డే

**మెరుగైన జీవితం రావాలంటే :**
బట్టలు కుట్టే వారు మెరుగైన జీవితం గడపాలంటే, ఆధునికతను స్వీకరించి, కొత్త వ్యాపార మార్గాలను అన్వేషించడం అవసరం. ఇందుకోసం ట్రెండింగ్ ఫ్యాషన్ డిజైనింగ్, ఎంబ్రాయిడరీ, బొట్టా వర్క్ వంటి అదనపు నైపుణ్యాలను నేర్చుకోవాలి. ఆన్‌లైన్ కోర్సులు లేదా ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలను ఉపయోగించుకోవాలి. కుట్టుమిషన్లు తో పాటు కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ వంటి ఆధునిక యంత్రాలను ఉపయోగించడం వల్ల పనితనం పెరుగుతుంది.

సోషల్ మీడియాలో (ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్బుక్ ) తమ పనిని ప్రచారం చేసుకోవడం ద్వారా కస్టమర్లను ఆకర్షించుకోవచ్చు. స్వంత వెబ్‌సైట్ లేదా ఈ–కామర్స్ ( అమెజాన్, ఫ్లిప్కార్ట్ ,మీ షో) ద్వారా ఆన్‌లైన్‌లో బట్టలు విక్రయించవచ్చు. స్థానిక మార్కెట్‌కే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపారం విస్తరించుకోవచ్చు. పరిమితుల నుండి బయటకు వచ్చి, కొత్త నైపుణ్యాలు నేర్చుకొని, టెక్నాలజీని ఉపయోగించుకొని, వ్యాపారాన్ని విస్తరించుకుంటే మెరుగైన జీవితం సాధ్యమే.

**అందుబాటులో ప్రభుత్వ పథకాలు:**
బట్టలు కుట్టే వారు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను అందిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా చిన్న వ్యాపారులు, హస్తకళా కార్మికులను ప్రోత్సహించేందుకు వివిధ పథకాలను అందిస్తోంది. స్థానిక జిల్లా పరిశ్రమల కేంద్రాలు (డీ ఐ సి) ద్వారా ఈ పథకాల గురించి వివరాలు తెలుసుకోవచ్చు. ప్రధాన్ మంత్రి ముద్రా యోజన (పి ఎం ఎం ఎట్క) ఈ పథకం కింద, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారు రూ. 50,000 నుండి రూ. 10 లక్షల వరకు రుణాలను పొందవచ్చు. స్టాండ్–అప్ ఇండియా స్కీమ్ ఈ పథకం కింద, షెడ్యూల్డ్ కాస్ట్ ( ఎస్ సి), షెడ్యూల్డ్ ట్రైబ్ ( ఎస్ టి), మహిళా రిటిప్రిన్యూర్ రూ. 10 లక్షల నుంచి రూ. 1 కోట్ల వరకు రుణాలను పొందవచ్చు. ఈ పథకాల ద్వారా లభించే రుణాలు, సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, బట్టలు కుట్టే వారు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు.

### ప్రభుత్వం పథకాలు ఇచ్చి ఆదుకోవాలి:



రోజురోజుకు రెడ్ మెడ్ దుస్తుల దుకాణాలు విస్తరిస్తున్నాయి. దీంతో దర్జీలకి గిరాకి తగ్గింది. ఒక డ్రెస్ కుట్టడానికి అయ్యే కూలి ధరలోనే రెడ్ మెడ్ దుస్తులు వస్తున్నాయి. చాలామంది వాటిని కొనడం వల్ల దర్జీలకు పని లేకుండా పోతుంది. ఎన్నో సంవత్సరాలుగా వృత్తినే నమ్ముకున్న వారు పని లేక పస్తులుంటాన్నారు. వృత్తిని వదులుకొని బతుకుదెరువు కోసం వేరే పని చేస్తున్నారు. టైలరింగ్ వృత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పథకాలు అందించి తమను ఆదుకోవాలని కోరారు.

### సబ్సిడీ రుణాలు అందించాలి

**టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. నాగేంద్ర మణుగూరు.**




నేను గత 41 సంవత్సరాల నుంచి టైలరింగ్ వృత్తిలో కొనసాగుతున్నాను. తక్కువ ధరకు రెడ్ మెడ్ దుస్తులు దొరకటం వల్ల వాటిపై ఆసక్తి చూపిస్తున్నారు. ఆన్లైన్ షాపింగ్ ద్వారా అతి తక్కువ ధరలు రావడం వల్ల మా గిరాకి తగ్గుతుంది. బట్టలు కుట్టాలంటే వాటికి సంబంధించిన మెటీరియల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కేవలం ఓవర్ సైజ్ ఉన్నవాళ్లు తప్ప మిగతా వాళ్ళు కుట్టించుకోవడం లేదు టైలరింగ్ వారికి కరెంట్ ఫ్రీ కల్పించాలి. అలాగే ప్రభుత్వ రుణాలు ఇచ్చి ఆదుకోవాలి. – ఎం. సత్యనారాయణ, బెంగాలీ టైలర్స్. మణుగూరు.




## కల్లూరు పంచాయతీ ఆధ్వర్యంలో
# చలివేంద్రం ప్రారంభం

కల్లూరు ఫిబ్రవరి 27(జనం సాక్షి)
మండుతున్న ఎండలను వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు బాట సారుల సంక్షేమం కోసం స్వచ్ఛమైన మంచినీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోకల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో బస్సు షెల్టర్ వద్ద చలివేంద్రాన్ని గురువారంఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పంచాయతీ స్పెషలాఫీసర్ ఎంపీడీవో దయాగల చంద్రశేఖర్, ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం కాలం ముగిసే వరకు చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన చల్లని మంచినీటిని ప్రజలకు అందిస్తామని అన్నారు. చలివేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న మంచినీటిని వృధా చేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## యువతి హత్య కేసులో
# నిందితుడికి జీవిత ఖైదు
### సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య

పెనుబల్లి, ఫిబ్రవరి 27(జనం సాక్షి )
యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి విఐఎడిజె మేజిస్ట్రేట్ యం. శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు, వివరాల ప్రకారం 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును, అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షిట్‌ను సమర్పించడం జరిగిందని,వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం.శ్రీనివాస్ గురువారం నిందితుడు బోల్లేడు నితిన్ 20 సం, (సత్తుపల్లి) కు జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు, ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణాకర్, ప్రస్తుత సిఐ మత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్ ఐ వెంకటేశ్ ను ఎ పి పి అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# సబ్సిడీ గ్యాస్ పక్కదారి..
## వ్యాపార సంస్థలలో జోరుగా వినియోగం

- ◆నామమాత్రంగా.. ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు
- ◆కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం
- ◆మొద్దు నిద్రలో పౌరసరఫరాల శాఖ అధికారులు
- ◆పబ్లిక్ సిటీ మీద ఉన్న ధ్యాస.... విధి నిర్వహణలో లేకపాయే





**మర్రిగూడ, ఫిబ్రవరి27,(జనంసాక్షి):**
నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ, నాంపల్లి మండలాలలో సబ్సిడీ గ్యాస్ పక్కదారి పడుతుంది. ఎక్కడ చూసినా యదేచ్ఛగా వ్యాపార సంస్థలలో జోరుగా వినియోగిస్తున్నారు, గృహావసరాల నిమిత్తం వాడాల్సిన సిలిండర్లను కొంతమంది వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. వాణిజ్య సిలిండర్ ధర ఎక్కువగా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రూ.500కే సబ్సిడీపై అందజేస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న పలువురు గృహావసర సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నారు. వాణిజ్య సిలిండర్లు ఒకటి రెండు






కనిపించేలా ఉంచుతూ వీటిని దొడ్డిదారిన వినియోగిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు 'మామూలు'గా వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. గృహావసర సిలిండర్లు సబ్సిడీపై రావడంతో కొంతమంది వ్యాపారులు పేదల అమయాకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి సిలిండర్లను విని యోగిస్తున్నారు. ఇంకొంతమంది రూ.ఓ వంద అదికంగా ఇచ్చి పేదల నుంచి సిలిండర్లను తీసుకుంటున్నారు. ఇలా సబ్సిడీ గ్యాస్ పక్కదారి పడుతోంది. ఫలితంగా ప్రతి నెలా కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగ మవుతున్నట్లు తెలుస్తోంది..ఎన్ఫోర్స్మెంట్ వ్యాపార సంస్థల్లో




అక్రమంగా వినియోగిస్తున్న సబ్సిడీ గ్యాస్ కట్టడి చేయాల్సిన జిల్లా కేంద్రంతో పాటు ప్రతీ మండలానికి ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు ఉన్నప్పటికీ వారు 'మామూలు'గా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల కొంతమంది అధికారులు పబ్లిసిటీ ఆధారంగా విధులు నిర్వహించడం చర్చనీయాంశమైంది,

# మున్సిపాలిటీ అభివృద్ధికి డ్రోన్ సర్వేతో మాస్టర్ ప్లాన్

## భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పాల్వంచ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** జిల్లాలో పాల్వంచ మున్సిపల్ పరిధిలో డ్రోన్‌తో సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌కు పూజ చేసి సర్వేను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారవుతున్నదని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సాయంతో పాల్వంచ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం పాల్వంచ మున్సిపాలిటీ సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా పాల్వంచ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతుందని, చాల ఏండ్ల కింద రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వేలో ఉపగ్రహాలు మరియు డ్రోన్ల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ ఆధారం చేసుకుని రాబోయే భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైందన్నారు. పట్టణాల అభివృద్ధి, పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి సిపిఓ నెల్లూరి సత్యనారాయణ, పాల్వంచ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసి లో పదవి విరమణ పొందిన ఎలక్ట్రిషన్లకు ఘన సన్మానం

**టేకులపల్లి, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):**



కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రిషన్స్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న వెంకట సూర్య నారాయణ రాజు(ఎ గ్రేడ్ ఎలక్ట్రిషన్), కుప్పల శ్రీను (ఎ గ్రేడ్ఎలక్ట్రిషన్)లకు కోయగూడెం ఓపెన్ కాస్ట్ కార్యాలయంలో కోయగూడెం ప్రాజెక్టు అధికారి, మేనేజర్ల ఆధ్వర్యంలో గురువారం వారి దంపతులకు పూలమాలలు,శాలువలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్స్ గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారన్నారు. పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం ఇరువురి దంపతులను గజమాలలతో ఎలక్ట్రిషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు, కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సహోరాబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగశేషు, ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రటరీ అశోక్ కుమార్,ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సర్వర్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసు, సూరి, చారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరు లోని మాదవి హాస్పిటల్స్ లో ప్రభుత్వ ఉద్యోగులకు రియంబర్స్మెంట్ సౌకర్యం

### పేదలకు తక్కువ ఖర్చు తో మెరుగైన వైద్య సేవలు

కల్లూరు ఫిబ్రవరి 27(జనం సాక్షి)..

కల్లూరు లోని మాధవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు, రిటైర్మెంట్ ఉద్యోగులకు రియంబర్మెంట్ వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు మాధవిహాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ మాధవి గురువారం తెలిపారు. కల్లూరులోగత 15 సంవత్సరాలుగా హాస్పిటల్ నెలకొల్పి కల్లూరు తల్లాడ పెనుబల్లి పరిసర ప్రాంతం మండలాల ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలందిస్తున్న ట్లుగా ఆమె తెలిపారు. ప్రజలకు మరింత అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో తమ హాస్పటల్ ఆధ్వర్యంలో లాప్రోస్కోపి ద్వారా చేయు ఆపరేషన్లు ట్యూబెక్టమి(పిల్లలు పుట్టకుండా ) ఆపరేషన్లు గర్భసంచి లో ఏర్పడిన గడ్డలు, కణుతులు తొలగించటంసంతాన లేమి గల వారికి " ఇన్ఫెర్టిలిటి ట్రీట్మెంట్ "వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్టు తెలియజేశారు.అపెండిక్స్ ( 24 గంటల కడుపు నొప్పి ) ,లాంటి ఆపరేషన్లు, మరియు స్త్రీలకు సంబందించిన శస్త్ర చికిత్సలు ఓపెన్ చెయకుండా సులభతర ఆపరేషన్ లు చేయడం జరుగుతుందన్నారు. వైద్య సేవలకు దూరప్రాంతాలకు వెళ్ళే పని లేకుండా అందుబాటులోకి వచ్చిన ఈ సదవకాశాన్ని కల్లూరు ,ఇతర మండలాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.

## ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక

ఆళ్లపల్లి ఫిబ్రవరి 27( జనంసాక్షి)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఖమ్మం, నల్గొండ ,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 15 మంది అప్లై చేసుకోగా అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 100% హాజరయ్యారు. ఎస్సై రతీష్ ఆధ్వర్యంలో



పోలీస్ సిబ్బంది తో భద్రత ఏర్పాటు చేశారు.



## నర్సిరెడ్డి గెలుపుతోనే విద్యా సమస్యల పరిష్కారం యుటీఎఫ్

**కారేపల్లి , ఫిబ్రవరి27(జనంసాక్షి) :**

నల్లగొండఖమ్మరావరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలుపుతోనే విద్య రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటిఎప్ రాష్ట్ర నాయకులు జీవీ.నాగమల్లేశ్వరరావు, జూనియర్ కళాశాల లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పి శెట్టి సురేష్, కేజీబీవీ ఉపాధ్యాయ సంఘం జిల్లాకార్యదర్శి ఎం.కవిత లు మాట్లాడుతూ స్వార్ధ ప్రయోజనాలు, పైరవీలకు తావులేకుండా విద్యరంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కు నర్సిరెడ్డి పని చేశారన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన అభిమానులు వివిధ సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ మండల కార్యదర్శి బీ.మంగీలాల్, నాయకులు బాలాజీ, భాస్కర్, బానోత్ రాందాస్, కేలోత్ రాములు, ఈరునాయక్ టీపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, రాంకోటి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు వై.ప్రకాష్, గిరిజన సంఘం నాయకులు మూడు శోభన్, బానోత్ బన్సీలాల్, వజ్జా రామారావు, ముక్కా సీతారాములు, కే.ఉమావతి, యనమగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

### తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు



**కారేపల్లి , ఫిబ్రవరి27(జనంసాక్షి):**

అదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా కమిటీ సమావేశం తుడుండెబ్బ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా భూ సమస్యలు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులపై చర్చించినారు, అనంతరం జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1/70 , పెసా చట్టం, 5వ షెడ్యూల్‌లో నూరు శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు, అటవీ హక్కుల చట్టం అమలు ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఏప్రిల్ 7,8,9 న తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలు కోమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో జరగనున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్ , జిల్లా ప్రచార కార్యదర్శి దోమల రవి, మండల కార్యదర్శి ఈసం భాస్కర్, నాయకులు కల్తీ పాండు, గలిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ చాలీసా పారాయణం

## టిఎన్‌టియుసి అధ్యక్షులు కనకమేడల సహకారంతో..

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్త హనుమాన్ స్వామి వారి ఆలయంలో గురువారం హనుమాన్ చాలీసా పారాయణం భక్తితో నిర్వహించారు. పి ఎన్‌టియు సి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ సహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రతులు శర్మ ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి దుద్దుకూరు రమేష్ , భవనం చంద్రశేఖర్ రెడ్డి , శివాలయం అధ్యక్షుడు, దుద్దుకూరు మురళి కృష్ణ, పాసికంటి మురళి, టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామకోటి రెడ్డి లతోపాటు స్థానికులు మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గార్లపాటి రాములు మృతి బాధాకరం..



**చింతపల్లి, ఫిబ్రవరి 27(జనంసాక్షి)**
చింతపల్లి మండలం వింజమూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి రాములు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ అన్నారు, గురువారం రోజున వింజమూరు గ్రామంలో గార్లపాటి రాములు మృతి దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల బాలయ్య, ఆరెకంటి పాపయ్య ,ఆరెకంటి జంగయ్య, ఆరెకటి రామకృష్ణ, ఆరెకంటి రాధాక్రిష్ణ, ఆరెకంటి భార్గవ్ ,అరేకంటి మురళీ, ఆరెకంటి విజయ్, కర్నాటి లక్ష్మయ్య, పందుల సత్తయ్య ,ఆరెకంటి శ్రీను, ఆరెకంటి యాదగిరి ,గార్లపాటి జగన్, కోట మరి బాబు, కర్నాటి శంకర్, ఆరెకంటి పృథ్వీరాజ్ ,ఆరెకంటి అంజి ,కర్నాటి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరు పరిశీలన

## పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాలలోని సీసీ కెమెరాలు ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును గురువారం కలెక్టరేట్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పరిశీలించారు.ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. జిల్లాలో 2664 ఓట్లకు గాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, ఈడీఎం గఫార్, సిబ్బంది పాల్గొన్నారు.



# బూర్గంపహాడ్‌లో అంగ రంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

- శివ నామ స్మరణతో మారుమ్రోగిన శ్రీ అగస్తెస్వర స్వామీ
- మహా అన్నదాన కార్యక్రమం





**బూర్గుంపహాడ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గుంపహాడ్ మండల కేంద్రంలో అంగ రంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అగ్నెస్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటీ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా ఉదయం మొదలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించడానికి గ్రామ ప్రజలు తండోప తండాలుగా, కుటుంబ సమేతం గా, చుట్టుపక్కల గ్రామాల నుండి శివ భక్తులు వేకువ జామునే క్యూలైన్లో బారులు తీరారు. మధ్యాహ్నం సమయాన భక్తులు సామూహిక అభిషేకాలు పెద్ద ఎత్తున నిర్వహించగా, రాత్రి సమయాన శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా గ్రామస్తుల, భక్తుల సమన్వయంతో, వేద పండితులు శివాలయ ఆస్థాన పూజారి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, వైభవంగా నిర్వహించారు. విద్యుత్ కాంతుల మధ్య ఆలయంలో శివ భక్తులు సంతోషంగా, భక్తిపారవశ్యంతో ఓం నమశ్శివాయ నామ స్మరణతో స్వామి వారి కృపకు పాత్రులైయారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ ఆనంతరం స్వామి వారికి లింగోద్భవ అభిషేకం నిర్వహిచారు. మహాశివరాత్రి ప్రత్యేకమని భావిస్తూ భక్తులు ఈ పర్వదినాన జాగరణ, ఉపవాస దీక్షలు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారి గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధులలో స్వామి వారిని మేళ తాళాలతో విద్యుత్దీప అలంకరణతో శోభాయమానంగా ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్ నాగ్టేశ్వరరావు, కమిటీ సభ్యులు స్వామివారి కళ్యాణం, అన్న సంతర్పణ, స్వామి వారి ఊరేగింపును కు వచ్చిన భక్తులకు, సహాయ సహకారాలు అందించిన దాతలకు శ్రీ శ్రీ అగ్నెస్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ.. వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా నేటి సాయంత్రం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో భానుపురి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మిరాకిల్ స్ట్రీట్ సైన్సు షో, విజ్ఞాన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, సైన్స్ స్కిట్స్, మూకాభినయాలు తదితర విజ్ఞానాత్మక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు ఉచితంగా పాల్గొనవచ్చని చెప్పారు. గత ఆదివారం ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించనున్నట్లు కన్వీనర్ తల్లాడ రామచంద్ర తెలిపారు.
జనవిజ్ఞాన వేదిక, సూర్యాపేట సైన్స్ ఫోరం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సైన్ సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని సైన్సు సంబరాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, డి.నాగరాజు, గాజుల ఉపేందర్ , సోమ సురేష్ కుమార్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# చెరువులో కాలుజారి బాలుడి మృతి

**కనగల్లు. ఫిబ్రవరి 27 (జనం సాక్షి)**
మండలంలోని జి యడవల్లి గ్రామ చెరువులో5 సంవత్సరాల బాలుడు కాలుజారిమృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పర్సనబోయిన గోపాల్, చెరువులోకి చేపల వేటకు వెళ్లగా అతని వెంట తన కుమారుడు పర్సనబోయిన వంశీ (5) సంలు, ను వెంటబెట్టుకుని చెరువు దగ్గరికి వెళ్లి చెరువు అంచు భాగములు కూర్చోబెట్టి గోపాల్ చేపల వేటలో నిమగ్నమై ఉండగా బాలుడు కాలుజారి చెరువులో మునిగిపోయి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడని తెలియజేశారు. పసి బాలుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు బాలుడి శవం వద్ద కన్నీరు మున్నీరైనారు .

# కారేపల్లి ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

కారేపల్లి , ఫిబ్రవరి27(జనంసాక్షి) :
నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం కారేపల్లిలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో 177 ఓట్లకు అధికారులు మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 177 ఓట్లకు 168 ఓట్లు పోలైనాయి. 95 శాతం ఓటింగ్ జరిగింద. ఓటింగ్ సరళిని మండల స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేంధర్ లు పరిశీలించారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు తమ అభ్యర్థి కోసం పోలింగ్ కేంద్ర 100 మీటర్ల దూరంలో శిబిరాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ సమీపంలోని దుకాణాలను మూసివేయించారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో బంద్ బస్తును నిర్వహించారు.



## అత్యంత భక్తి ప్రపత్తులతో నారసాల సంబరం

### ఒళ్ళు గగుర్పాటు అయ్యేలా క్రతవు..



**చర్ల (జనంసాక్షి) :** మండల పరిధిలోని తేగడలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి నాడు ప్రారంభమైన జాతర మహోత్సవం అత్యంత భక్తి ప్రభత్తులతో గురువారం స్వామి వారి కళ్యాణం ముగిసింది. సాంప్రదాయంగా వస్తున్న నారసాల సంబరం ఒళ్ళు గగుర్పాటు అయ్యేలా అత్యంత భక్తి ప్రభతులతో జరిగింది. ఎలమందల వంశీయులు , సామాన్య భక్తులు సైతం నారసాలు పొడుచుకుని తమ భక్తిపారవశ్యాన్ని చాటారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి. నారసాలు పొ డుచుకునేలా మొక్కుబడులు ఇచ్చిన భక్తులు స్వామి వారి ముందు తమ మొక్కుబడును ఇష్ట దైవం కు సమర్పించారు. మేళ తాళాలతో ఆలయం ప్రదక్షిణ చేసిన భక్తులు నారసాలు (ఇనుప చూవ్వలు) తో బుగ్గలు, నాలుక ,మెడ భాగంలో గుచ్చుకొని స్వామి వారి నామస్మరణ చేసుకుంటూ ప్రదక్షిణలు చేసి మదినిండా భక్తి భావంతో తమ మొక్కుబడులు ఇచ్చారు. ఆలయ అర్చకులు ఎలమందల శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్ నేతృతంలో అత్యంత సాంప్రదాయకంగా ఈ నారసాల సంబరం జరిగింది. అనంతరం సంప్రదాయ పోగోళ్ళ సంబరాన్ని నిర్వహించారు. భారీ ప్రభలను వివిధ గ్రామాల నుంచి తీసుకొచ్చి స్వామివారికి భక్తులు మొక్కుబడిగా సమర్పించారు. సరిహద్దు చతిస్గడ్ నుంచి భారీ సంఖ్యలో ఆదివాసీలు సైతం తరలివచ్చి కళ్యాణం వీక్షించారు .

## మారుతి మందిరంలో మహాశివరాత్రి పర్వదినం





**నల్గొండ టౌన్, ఫిబ్రవరి 27, జనంసాక్షి:** నల్గొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్ లోని మారుతి మందిరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రాతకాలంలోనే శివాభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేతాపురం శ్రీ సీతారామ భజన మండలి వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించి, రాత్ర లింగోద్భవం సందర్భంగ వైభవముగా పర్వాన్నం తో అభిషేకము చేసి, భక్తిశ్రద్ధలతో కష్టాలను తొలగించమని పరమశివుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శ్రీ ముదివర్తి లక్ష్మీవర ప్రసాద్,ఆలయ నిర్వాహకులు కంచర్ల భాస్కర్ రెడ్డి,మంత్రవది శ్రవణ్ కుమార్,గుర్రెడ్డి సోమశేఖర్ రెడ్డి, పాల్వాయి యాదగిరి రెడ్డి, వట్టికోట కృష్ణయ్య,దుద్యాల ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,మైలా మురళీధర్ రెడ్డి,దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, మైలా రమణారెడ్డి, కంచర్ల మణెమ్మ, నామాల నీరజ,షీలా, కళావతి, మానస, కల్పన,భజన మండలి అధ్యక్షులు గంగుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కూటాల నారాయణరెడ్డి,వాయిద్య సహకారం వాసిరెడ్డి రామిరెడ్డి సమస్త భక్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని వైభవముగా చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక

### తహసిల్దార్ అన్వర్ హుస్సేన్



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27 ( జనంసాక్షి ) :** నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల ఇన్చార్జ్, తహసిల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్ తెలిపారు. మండల ఉపాధ్యాయ మొత్తం 84 ఓట్లకు గాను 80 ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్‌ను అమలు చేశారు. వారి వెంట ఆర్ఐలు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, పిఓస్, ఎపిఓస్, అదర్ ఏపిఓస్ లు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడం ఇందులో ఇటు గ్రాడ్యుయేట్లు, అటు టీచర్ల పల్స్ ఎలా ఉండబోతుందనేది ఈ ఎన్నికలతో తేలనుందనే టాక్ వినిపిస్తోంది. దీంతో ఎలాగైనా గెలిచేందుకు అధికార కాగ్రెస్, ప్రతిపక్షాలు తీవ్రంగా కృషి చేశాయి.



### పూర్ణాహుతితో ముగిసిన

## మహాశివరాత్రి వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోనిసంతోషి మాత దేవాలయంలోని సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు సందర్భంగా చివరి రోజు గురువారం మహా పూర్ణాహుతి నిర్వహించి,స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలు నిర్వహించిన ప్రధాన కలశంను స్థానచలనంతో మహాశివరాత్రి వేడుకలు పరి సమాప్తి చేశారు. అనంతరం అన్నాభిషేక ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఆలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ,భట్టారం వంశీకృష్ణ శర్మ, పబ్బ ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవర శెట్టి సోమయ్య, గోపారపు రాజు, యామ వెంకటేశ్వర్లు, బ్రహ్మాండ్లపల్లి శివప్రసాద్, బ్రహ్మాండ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, కక్కిరేణి పద్మావతి, కర్నాటి సూర్యకళ, మహంకాళి కవిత, బెలిదే అశోక లక్ష్మి, కంచర్ల లీల, సూరం సునీత, బచ్చు నీరజ, శైలజ, ఓరుగంటి కనక రత్నం,ఓరుగంటి జగదీశ్వరి, ఈగ విజయలక్ష్మి, మంత్రాల పద్మ, పోతుగంటి కృష్ణవేణి, గోపారపు స్వరూప రాణి,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం తెల్లవారుజామున ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా నామేశ్వరస్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను పల్లకిలలో బొడ్రాయి సమీపంలోని ఎరకేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు. ఉపవాస దీక్షలు, జాగరణ చేసే భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసింది. గ్రామ పురోహితులు పులి హరిప్రసాద శర్మ, ఆలయ వంశపారంపర్యం ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ సంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు నిర్వహించారు.

**ఆకట్టుకున్న ఊరేగింపు..**

మహా శివరాత్రి వేడుకలలో భాగంగా నిర్వహించే శివ పార్వతుల కళ్యాణం మహోత్సవానికి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట నిర్వహించడం ఆనవాయితీ. అదే క్రమంలో నిర్వహించిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టకుంది. నెమిలి పింఛంతో చేసిన టోపీలు, ముందు రెండు పశువుల కొమ్ములు, మధ్యలో ఓ అద్దం, చుట్టూ రంగురంగుల అలంకరణ వస్తువులు, భుజానికి అడవి జంతువుల తోలు, నడుము, కాళ్లకు గజ్జెలు, వేసిన ఆదివాసీ నృత్యాలు ఒకవైపు, మరో వైపు మహిళల కోలాట ప్రదర్శనలతో భక్త జనం పులకరించారు.

## పదవీ విరమణ సన్మాన మహోత్సవం

### విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**దేవరకొండ, ఫిబ్రవరి 27(జనంసాక్షి):** దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంటా మల్లయ్య రాజ్యలక్ష్మి ల పదవి విరమణ సన్మాన మహోత్సవం విద్యార్థు లు సహచార ఉపాధ్యాయ బృందం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ సుమారు 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పని చేస్తూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ లెక్చర్ అవార్డు పొందిన గంట మల్లయ్య అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల,అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు. ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వ డానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆర్ రవి శ్రీదేవి, ధనరాజ్, శ్రీనివాస్ రేపాల, రాజశేఖర్, జిల్లా లెక్చరర్ అసోసియేషన్ ప్రెసి డెంట్ హేమ్లా నాయక్, లెక్చరర్లు సాయిలు, శ్రీదేవి, పార్థ సారథి, శ్రీను,నరసింహ, జయప్రకాష్, రాజు, నాజర్ హుస్సేన్, నవత, అమీనా, పర్వీన్ వెంకటయ్య సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ లో ప్రశాంతంగా ముగిసిన

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**నాగార్జునసాగర్,ఫిబ్రవరి27(జనంసాక్షి)** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 103 మంది ఉపద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 92మంది ఉపాధ్యాయులు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలక్షన్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

**చింతపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ఎన్నికలు ముగిసింది ప్రశాంతంగా ముగిసింది... చింతపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అని తహసీల్దార్ రమాకాంత్ శర్మ అన్నారు,మొత్తం ఓట్లు 87, పురుషులు 46 , స్త్రీలు 40, మొత్తం పోలైన ఓట్లు:86బీ పోల్ చేయబడినవి ఓటింగ్ శాతం 98.85% నమోదయిందని తెలిపారు, బ్యాలెట్ బాక్స్ ల ను నల్లగొండకు తరలిస్తున్నారు, ఎస్సై బి యాదయ్య, ఆర్ ఐ సునీత, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉన్నారు.







## మాజీ జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే స్వర్గీయ పూనెం రామచంద్రయ్య సతీమణి మృతి

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం, మాజీ జెడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి**

**టేకులపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
టేకులపల్లి మండలం,కోయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ స్వర్గీయ పూనెం రామచంద్రయ్య సతీమణి పూనెం పుల్లమ్మ (88) గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆమె భౌతికాయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఆమె మరణ వార్త వినగానే ఇల్లందు నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండలంలోని రాజకీయ నాయకులతోపాటు, వారి కుటుంబంతో అనుబంధం కలిగిన సన్నిహితులు గోనెల జనార్ధన్ (గాంధీ), చింతలపూడి వెంకన్న, చింతలపూడి రాజశేఖర్, ఎస్.కె జానీమియా, నలు మూలల నుండి బంధువర్గం, స్థానిక కోయగూడెం గ్రామ ప్రజలు భారీగా హాజరై అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పరమేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న ఐరా రియాల్టీ పోషం నర్సిరెడ్డి జానకి దంపతులు**

**మేళ్లచెరువు (జనంసాక్షి):**
మేళ్లచెరువు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న మహాశివరాత్రి జాతరలో సందర్భంగా శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరా రియాల్టీ పోషం నర్సిరెడ్డి దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఇందుమూలంగా పోశం నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తామెంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.
తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలోనే మేళ్లచెరువు జాతరను గొప్ప జాతరగా తీర్చిదిద్దుతామని, దేవాలయాన్ని అనేక రకాలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం దేవాలయానికి కోటి రూపాయలను మంజూరు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తవిడిశెట్టి లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులచే గోటితో వలిచిన తలంబ్రాలను ఉపయోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, దేవాలయ చైర్మన్ షాగంరెడ్డి శంబిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉమామహేశ్వరుని కళ్యాణం

**కొన్ని ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయం**

**మరో మూడు రోజుల పాటు కొనసాగనున్న జాతర**

**ఆలయ కమిటీ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి**



**శాలిగౌరారం ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
శాలిగౌరారం మండలంలోని భైరవునిబండ గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం. మహాశివరాత్రి రోజున 7 గంటల నుండి 12 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించి, మధ్యాహ్నం అగ్నిప్రతిష్ట పిటదేవతావానల మంత్ర హోమములు రుద్ర హోమం జరిపించి రాత్రి 12 గంటలకు శ్రీశ్రీశ్రీ గంగాభవాని సమేత ఉమామహేశ్వరుల కళ్యాణం తెల్లవారుజామున తలంబ్రాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఆలయం భైరవనిబండ రామాంజపురం, బెండలపహాడ్ పొలిమేరలకి చాలా దగ్గరగా ఉండడంతో ఈ మూడు గ్రామాల ప్రజల తో పాటు పల్లెపాడు, అవసలోని భాయి, కొత్తపల్లి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి తరలివస్తారు. పండితులతో నిర్వహింపబడే ఈ కళ్యాణంలో టోకెన్ తీసుకొని జంట లతో కళ్యాణం జరిపిస్తారు.కొన్ని సంవత్స రాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి (గుండం) ఓ ప్రత్యేకత ఉందని నేడు 28వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ కి గ్రామస్తులంతా డప్పు చప్పులతో వెళ్లి బోనాలు సమర్పిస్తారు. మార్చు 1వ తేదీన ఎడ్లబండ్ల గిరి ప్రదక్షిణములు నిర్వహించబడతాయని ఈ మూడు రోజులపాటు ఈ జాతర కొనసాగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి విలేకరిలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పండితులు రమేష్ శాస్త్రి మరి కొంతమంది పాల్గొన్నారు.



## కనుల విందుగా బండి రామలింగేశ్వర స్వామి కళ్యాణం!

**కనగల్లు. ఫిబ్రవరి 27 (జనం సాక్షి)**
కనగల్లు గ్రామ కేంద్రంలో పురాతన శివాలయంలో వెలసిన బండి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం శివపార్వతుల కళ్యాణ తంతును భక్తుల నడుమ అంగరంగ వైభవంగా సాంప్రదాయ బద్దంగా వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించడంతో ప్రజలు దేవతామూర్తుల కళ్యాణాన్ని కనుల విందుగా చూసి మంత్రముగ్ధులయ్యారు. గ్రామస్తులు తలంబ్రాల బియ్యం, కట్న కానుకలను సమర్పించుకొని తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, గ్రామ పెద్దలు నర్సింగ్ లక్ష్మయ్య, జానయ్య, మురళీధర్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు పి శంకర శర్మ తదితరులు ఉన్నారు.



## రైతులు వేసిన పంటలు పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
రైతులు వేసిన పంటలను శుక్రవారం ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రాయిపాడు గ్రామంలో ఎఫ్ పి ఓ డైరెక్టర్లు ,రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. అనంతరం రైతులు చేస్తున్న పనులను పరిశీలించారు. గట్టుపై జామాయిల్ మొక్కలు నాటుట, కారంపొడి పరిశీలన, వరి ప్రకృతి వ్యవసాయం కొమ్మతేనా, వరిలో యాదచల్లే పద్ధతిని, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఉదయభాస్కర్ ,ఎఫ్ పి ఓ చైర్మన్ పెండకట్ల పాపారావు ,వైస్ చైర్మన్ ఊకే మరిమ్మ, డైరెక్టర్ నాగేశ్వరరావు, శ్రీను ,బుచ్చయ్య ,వెంకటమ్మ, విజయలక్ష్మి, రైతులు, విశ్వనాథం, ఎర్రయ్య, సత్యం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాయు లింగేశ్వర ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 27(జనంసాక్షి)
నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ 9వ వార్డు పరిధిలో బీసీ కాలనీలో వాయు లింగేశ్వర దేవాలయంలో గురువారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వాయు లింగేశ్వర దేవాలయంలో లింగోద్భవ కాలంలో ఉప్పల శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష ఉపసంహరణ సందర్భముగా ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి సహకరించిన ట్రాన్స్కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బత్తుల రామయ్యను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బత్తుల నాగరాజు ,వేముల శ్రీకాంత్, బండారు రామాంజనేయులు, బండారు శ్రీనివాస్, బండారు కృష్ణ, బత్తుల నాగ భాస్కర్, బండారు రామసాయి , బత్తుల శ్రీకాంత్ ,తమ్మిశెట్టి విజయకాంత్ ,తమ్మిశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

ఎస్ఎల్‌బిసి టన్నెల్ 1 దోమలపెంట సమీపంలో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని గురువారం మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు ,జగదీశ్వర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి , బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించడానికి వెళ్లారు. మార్గ మధ్యంలో డిండి వద్ద నల్గొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూకేతావత్ భీల్యా నాయక్, కిషన్ నాయక్ శాలువాతో సత్కరించి వారికీ సాధరంగా స్వాగతం పలికారు.

దేవరకొండ @ జనంసాక్షి




# కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే బడ్జెట్ తప్ప కష్ట జీవులకు ఒరిగిందేమీలేదు

## సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి

**చర్ల (జనంసాక్షి)**

కేంద్రంలోని భాజపా దృష్టిలో దేశమంటే అంబాని, అదానీలే తప్ప,సామాన్య ప్రజలు కాదని,కేంద్ర ప్రభుత్వం తరపున ఎనిమిదవ సారి పార్లమెంట్ లో పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేదిగా ఉన్నదని, కష్టజీవులకు ఏమాత్రం ఉపయోగపడనిదిగా ఉన్నదని సిఐటియుజిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి అన్నారు. ఇక్కడ బియస్ రామయ్యభవన్ లో సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యం లో మండల కన్వీనర్ పాయం రాధాకుమారి అధ్యక్షతన జరిగిన సదస్సు కి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడరు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురుజాడ గారు సూక్తి ని ఉటంకిస్తూ మాట్లాడారని,కానీ సమాజ సంపదలో సృష్టికర్తలు గా ఉన్న కార్మికులు,వ్యవసాయ కూలీల,రైతాంగానికి ఊరట ఇచ్చే విధంగా కానీ,కొత్త పథకాలు ప్రకటన కానీ,వారి కొనుగోలు శక్తి పెంచే నిర్ణయాలు కానీ ఈ బడ్జెట్ లో లేవన్నారు.పైగా అనేక రూపాలలో పరోక్ష పన్నులను భారీగా విధించారని అన్నారు.భారత దేశంలో నూతన ఆర్థిక విధానాల అమలు ప్రారంభమైన 1991 సంవత్సరం నుండి వచ్చిన వరస బడ్జెట్ లను పరిశీలిస్తే కార్పొరేట్ లకు ఊడిగం చేస్తూ,సామాన్యులపైన,మధ్య తరగతి వర్గాలపైన భారాలను మోపే బడ్జెట్ లను తీసుకు వచ్చారన్నారు. రాను రాను క్రమక్రమంగా సామాజిక తరగతులకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నారని,ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ఆస్తులను,సహజ వనరులను డీ మానిటైజేశన్ పథకం ద్వారా వందల సంవత్సరాలు కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసే నిర్ణయాలు ఈ బడ్జెట్ లో ఉన్నాయన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సంపదని నగరాలకు తరలిస్తున్నారని,పట్టణాల్లో ప్రజలకు ఇచ్చే మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ,ప్రవేట్ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం ఈ బడ్జెట్ లో ఉందన్నారు. ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల మార్గదర్శకత్వం లో విధానాలు పాలకులు రూపకల్పన చేస్తున్నారని,ఈ విధానాలు కాకులని కొట్టి గద్దలకు వేసే విధంగా ఉన్నాయని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కి ఈ బడ్జెట్ లో కేటాయింపులు గత బడ్జెట్ తో పోలిస్తే తొమ్మిది వేల కోట్లు తగ్గించారని అన్నారు. మధ్య తరగతి వర్గాలకి ఆదాయ పన్ను పరిమితి ని ఏడున్నర లక్షల నుండి పన్నెండు లక్షల రూపాయలకు పెంచారని,ఇది చూడటానికి పెంపుదలగా ఉన్నప్పటికీ ఈ సంవత్సర కాలం లో పెరిగిన ధరలతో పోల్చినప్పుడు ఇది ఏమాత్రం పెరుగుదల కాదని అన్నారు.కార్పొరేట్ లకు సంపద పన్ను విధించాలని డిమాండ్ చేశారు.రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని అనేక ఆందోళనలు జరుగుతున్నా ఈ బడ్జెట్కేమాత్రం పట్టించుకోలేదని,పైగా మూడు నల్ల వ్యవసాయ చట్టాల్ని దొడ్డి దోవన అమలు చేయడానికి ఈ బడ్జెట్ మార్గం వేసిందని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుండి అమలుకు పూనుకున్నారని అన్నారు. మరి పక్క కార్మికవర్గం తమకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని,సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని పెద్ద ఎత్తున సమ్మెలు,పోరాటాలు చేస్తుంటే పరిగణన లోనికి తీసుకోలేదని అన్నారు.ధరల స్థిరీకరణ కి ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు.ప్రజా వ్యతిరేఖ నిర్ణయాల అమలుకు ఈ బడ్జెట్ ఊతమిస్తున్నదని,బడ్జెట్ లో సవరణలు చేసి తగిన విధంగా కేటాయింపులు చేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని బ్రహ్మచారి అన్నారు.ఇటువంటి విధానాలు అమలు చేసిన పాలకులను శ్రీలంక లో గత సంవత్సరం చివరిలో జరిగిన అధ్యక్ష,పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ప్రజల తరఫున పోరాడుతున్న కమ్యూనిస్టులను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారని అన్నారు.మన దేశంలో కూడా ఇటువంటి పరిణామాలు జరగడానికి ఎంతోకాలం పట్టదని,ఈ విధానాలుకు వ్యతిరేఖంగా ప్రజలంతా ఐక్యమై ఉద్యమాలు చేస్తే అటువంటి రోజు వస్తున్నాదన్నారు. ఈ సదస్సు లో సిపియం మండల కార్యదర్శి మచ్చారామారావు,వ్యవసాయకార్మికసంఘం మండల కార్యదర్శి బందెలసచంటి,నాయకులు దొడ్డిహరినాగవర్మ,సమ్మక్క,సిఐటియుమండలనాయకులు పామర్ బాలాజి రైతు సంఘంనాయకులు నవీన్,ఐద్వామండలకార్యదర్శి సమ్మక్క,సిఐటియకు,నాయకులుస్వరూప,కళ్యాణ్,సుజాత ,సమ్మక్క,రాజేశ్వరి,ఐద్వామండల అధ్యక్షురాలు తాటినాగమణి,రైతుసంఘంనాయకులు శ్యామల వెంకటేశ్వర్లు,రాంబాబుతదితరులు పాల్గొన్నారు.



## 47 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక

చింతకాని , ఫిబ్రవరి 27(జనం సాక్షి)

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో 1978వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని ,విద్యార్థులు 47 సంవత్సరాల తర్వాత గురువారం నాగులవంచ ఉన్నత పాఠశాలలో ఒకే వేదిక మీదికి వచ్చినారు. గతాన్ని నెరవేసుకుంటూ వారి సాధక, బాధకాలను గుర్తు చేసుకున్నారు .అనంతరం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ దేవాలయాలను సందర్శించారు .కార్యక్రమంలో వంకాయల పాటి రామకృష్ణ, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యం, బల్లి వీరయ్య ,కాటిని పుల్లయ్య, కోన శ్రీనివాసరావు, పూర్ణచందర్ రాజు, నారపోగు ఏసోబు,బాడిస భాస్కర్ బాబు ,పందిరి రామయ్య ,మురళి ,ఖాదర్ బాబు, వెచ్చరాంబాబు వసంతరావు ,గుడిపూడి అప్పారావు , రామచంద్రరావు వ్యతియా , ,ఉమ్మినేని నాగేంద్ర,ఎల్లంపల్లి రాజేశ్వరి ,ఎం అనురాధ,వి సీతాఫని ,వాసిరెడ్డికృష్ణకుమారి, కూచిపూడి ప్రసాద్, రాయపూడి పద్మావతి,బండి యాకోబు తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**పినపాక, ఫిబ్రవరి 27(జనం సాక్షి):**

తెలంగాణలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అనుమతి యిచ్చారు . వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పినపాక మండలంలో 94.28 శాతం పోలింగ్ నమోదు అయింది. 35 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 33 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్, మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి , ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్ ,గణపతి సందర్శించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

బూర్గంపహాడ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బూర్గంపహాడ్ మండలంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రం బూర్గంపహాడ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. 9.20 గంటలకు రెండు ఓట్లు మాత్రమే పోలవ్వగా తర్వాత మెల్లగా పోలింగ్ ఊపందుకుంది. మొత్తం 57 మందికి 54 మంది తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోగా 94.73శాతం పోలింగ్ నమోదైంది. మహిళా ఉపాధ్యాయులు 25, పురుష ఉపాధ్యాయులు 29 మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారు. తొలుత పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో




జమలారెడ్డి, ఎస్సై నాగభిక్షం, ఆర్ ఐ నర్సింహారావులతో కలిసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో ఎస్సై నాగభిక్షం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది.

## కల్లూరు డివిజన్లో 93.94% ఎమ్మెల్సీ పోలింగ్

కల్లూరు ఫిబ్రవరి 27(జనం సాక్షి)



కల్లూరు రెవిన్యూ డివిజన్ ఆరు మండలాల పరిధిలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్ గౌడ్ తెలిపారు. కల్లూరు 94.68%, సత్తుపల్లి 93.50%, 98.46%, వేంసూరు 95.24%, తల్లాడ 100%, ఏన్కూరు 86.67% నమోదైనట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో మొత్తం పోలింగ్ 93.94% నమోదయిందన్నారు.